**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.05-01-2018.**

## <u>పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన నిందితునకు జరిమానా లేక జైలు శిక్ష</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో 2016వ సంవత్సరంలో **క్రైం.నెం.782/2016 సెక్షన్ 353 ఐ.పి.సి** కేసులో నిందితుడైన విజయవాడ, లబ్బీపేట, బి.ఎస్.ఎన్.ఎల్ క్వార్టర్స్‌కు చెందిన తట్టూరి రవి (28)కు ఈ రోజు అనగా ది.05.01.2018న మొదటి స్పెషల్ మెజస్ట్రేట్ కోర్టు వారు నిందితునకు రూ.2,000 జరిమానా లేదా 4 నెలలు జైలు శిక్ష విదించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న డి.నాగేంద్ర పి.సి-2817, ది.20.10.2016వ తేది మధ్యహ్నం షిప్టు డ్యూటీ నిమితం 13.00 గంటలనుండి 21.00 గంటలవరకు సి.ఎమ్ రూట్ బందోబస్తు నిమితం లబ్బీపేట, బి.ఎస్.ఎన్.ఎల్ క్వార్టర్స్ వద్ద నియమించడం జరిగింది. విధులు నిర్వహణలో ఉండగా రాత్రి 20.20 గంటల సమయంలో సి.ఎమ్ గారు వస్తున్నారని ముందు జాగ్రత్త చర్యలో భాగంగా లబ్బీపేట, బి.ఎస్.ఎన్.ఎల్ క్వార్టర్ నుండి ఏవిదమైన వాహనాలు రోడ్డుపైకి రాకుండా గేటు వేసి గేటుకు తన బైకును అడ్డుపెట్టి విధులు నిర్వర్తించు చుండగా పైన పేర్కొన్న నిందితుడు సదరు కానిస్టేబుల్‌ను దుర్భాషలాడుతూ కానిస్టేబుల్‌ను దౌర్జన్యంగా ప్రక్కకు త్రోచి బైకును పక్కకు నెట్టి గేట్లను తీసి భూతులు తిట్టుకుంటూ కానిస్టేబుల్ విధులకు ఆటక పరచడం జరిగింది. అంతట డి.నాగేంద్ర పి.సి-2817, కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ బి.శ్రీనివాస్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, లబ్బీపేట, బి.ఎస్.ఎన్.ఎల్ క్వార్టర్స్‌కు చెందిన తట్టూరి రవి (28) తనంతట తానుగా నేరం ఒప్పుకుని నేరం అంగీకరించినందున మొదటి స్పెషల్ మెజస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి శ్రీ రమేష్ బాబు గారు ఈ రోజు అనగా ది.05.01.2018న నిందితునకు రూ.2,000 జరిమానా లేదా 4 నెలలు జైలు శిక్ష విదించడం జరిగింది.

---xx---